

చొప్పదండి: భూపాల పట్నంలో ప్రచారం చేస్తున్నజడ్పీటీసీ సౌజన్య-వినయ్



చొప్పదండి: మహిళా రైతులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# సుంకెను గెలిపించండి

- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రచారం



గంగాధర: మధురానగర్‌లో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి, నవంబర్ 24: చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ మాచర్ల సౌజన్య-వినయ్‌కుమార్ కోరారు. మండలంలోని భూపాలపట్నం గ్రామంలో శుక్రవారం ఆమె బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. అలాగే, చొప్పదండి పట్టణంలోని ఆరో వార్డులో కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి లావణ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పాకాల నారాయణ, దండె కృష్ణ, మాజీ ఎంపీటీసీ వడ్లూరి శోభన్ బాబు, వార్డు అధ్యక్షుడు వడ్లూరి వెంకటస్వామి, ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్, కొత్తూరి అంజయ్య, చిలుముల కనకయ్య, మాచర్ల జయంత్, నితీశ్, చిల్ల ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి, (రామడుగు) నవంబర్ 24: మండలంలోని గుండి, దేశరాజుపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి, పెగడ శ్రీనివాస్, ఎల్కపల్లి లచ్చయ్య, దొబ్బల మధు, గాండ్ల తిరుపతి, ఊరడి శ్రీకాంత్, గజ్జల రాకేశ్, జిల్లెల లక్ష్మణ్, జిల్లెల శ్రీనివాస్, శ్రీనివాస్, వేముల శంకర్, సామల జనార్దన్, ఆకుల జగన్, దొబ్బల ప్రభాకర్, పిట్టల నర్సయ్య, అవుదరి నర్సయ్య, గుండి ప్రవీణ్, ముంజాల ప్రవీణ్, పైండ్ల శంకర్, మహేశ్, హైమద్, వసీం, సోహైల్, ముజ్జు, పారునంది కొమురయ్య, మచ్చ శ్రీను, రంగు అశోక్ గౌడ్, ఎదుల్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

మల్యాల, నవంబర్ 24: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గంగాధర, నవంబర్ 24: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రం మళ్లీ 20 ఏండ్లు వెనక్కి వెళ్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్యాపూర్‌లో ఎమ్మెల్యే రవిశంకర్‌కు మంగళ హారతి పట్టి నుదుట తిలకం దిద్దుతున్న మహిళలు

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా


- కేసీఆర్ పాలనలో గ్రామాల్లో ప్రగతి కాంతులు
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- బోయినపల్లి మండలంలో ప్రచారం

బోయినపల్లి, నవంబర్ 24: ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హామీ ఇచ్చారు. బోయినపల్లి మండలం మల్యాపూర్, తడగొండ, అనంతపల్లి, దుండ్రపలి, కోరెం, బూరుగుపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ బీజేపీ నాయకులు రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని తెలిపారు. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి రావాలని చూస్తున్నాయని చెప్పారు. ప్రజలు వారి ఎత్తుగడలను తిప్పి కొట్టాలని కోరారు. ఈ ఎన్నికల్లో వచ్చిన అభ్యర్థులు స్థానికులు కాదని, ఈ ప్రాంతంపై వారికి అవగాహన లేదని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల కుట్ర పూరిత మాటలు నమ్మి మోస పోవద్దని సూచించారు. మళ్లీ సీఎం కేసీఆర్‌కే పట్టం కడితేనే సంక్షేమ పథకాలు యథావిధిగా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్‌కు గ్రామాల్లో డప్పు చప్పుళ్లు, ఒగ్గు డోలు కళాకారులు, మహిళల మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్‌రావు, జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ వేణుగోపాల్, జడ్పీటీసీ ఉమ, సెస్ డైరెక్టర్ సుధాకర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ లచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ నాగయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, సర్పంచులు నరేశ్, రమేశ్, సత్యనారాయణరెడ్డి, కరుణ, రాజ్యలక్ష్మి, లచ్చయ్య, ఎంపీటీసీలు మమత, వనజ, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలున్నారు.

# కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ పార్టీ మారడం సరికాదు
- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య

చొప్పదండి, నవంబర్ 24: చొప్పదండి పట్టణంలో ఈనెల 27న మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తారని, మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికలు నాలుగు రోజులు ఉండగా చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ-భూమారెడ్డి కాంగ్రెస్‌లో చేరడం సరైన నిర్ణయం కాదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో రెండు కౌన్సిలర్ టికెట్లు ఇచ్చి ఒకచోట ఓడిపోయినా మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిందని గుర్తు చేశారు. 40 సంవత్సరాల రాజకీయం అనుభవం ఉన్న గుర్రం భూమారెడ్డి ఇలాంటి సమయంలో తీసుకున్న నిర్ణయం సరికాదని, మళ్లీ బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, మాజీ ఎంపీపీ వొల్లాల కృష్ణహరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్, కౌన్సిలర్లు వడ్లూరి గంగరాజు, మాడూరి శ్రీనివాస్, కొత్తూరు మహేశ్, దండె జమున, మహేశుని సంధ్య, సర్పంచులు గుంట రవి, పెద్ది శంకర్, గుడిపాక సురేశ్, దామెర విద్యాసాగర్ రెడ్డి, నాయకులు వినయ్, శ్రావణ్‌కుమార్, కృష్ణ, నరేశ్, శ్రీనివాస్, లక్ష్మణ్, లచ్చయ్య, కుమార్, మహేశ్, యువరాజ్, సంపత్, జహీర్, నరేశ్ రావన్, నితీశ్, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి




చొప్పదండి: గుండిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గంగాధర: కాచిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ సాగర్




మల్యాల: నూకపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



మల్యాల: ఒగులాపూర్‌లో కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మల్యాల: సర్వాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



మల్యాల: మ్యాడంపల్లి గ్రామంలో..